క్లుప్తంగా

బైక్‌ను తప్పించబోయి..
రోడ్డు కిందకి దూసుకెళ్లిన బస్సు


కూరుకుపోయిన ఆర్టీసీ బస్సు

అల్లాదుర్గం(మెదక్): బైక్‌ను తప్పించబోయి రోడ్డు కిందకు ఆర్టీసీ బస్సు దూసుకుపోయిన ఘటన మండలంలోని కాయిదంపల్లి గ్రామ శివారులో ఆదివారం చోటు చేసుకుంది. ప్రత్యక్ష సాక్షుల కథనం మేరకు.. నారాయణ ఖేడ్ డిపోకు చెందిన ఆర్టీసీ బస్సు హైదరాబాద్ వెళ్లి, తిరిగి నారాయణఖేడ్ వస్తుంది. కాయిదం పల్లి శివారులో బైక్‌పై వస్తున్న వ్యక్తి ఎదురుగా రావడంతో అతడిని తప్పించబోయి బస్సు రోడ్డు కిందకు దూసుకుపోయింది. ఎలాంటి ప్రమాదం జరగక పోవడంతో ప్రయాణికులు, ఆర్టీసీ సిబ్బంది ఊపిరి పీల్చుకున్నారు.

ఆలయాల్లో భక్తుల రద్దీ


దర్శనం కోసం క్యూలైన్‌లో నిల్చున్న భక్తులు

కౌడిపల్లి(నర్సాపూర్): మండలంలోని తునికి శ్రీ నల్లపోచమ్మదేవి ఆలయం భక్తులతో రద్దీ నెలకొంది. ఆదివారం ఆలయ ఈఓ మోహన్ రెడ్డి, జూనియర్ అసిస్టెంట్ వెంకట్‌రెడ్డి ఆధ్వ ర్యంలో అర్చకులు శివప్ప, రాజేశ్ అమ్మవారికి పంచామృతాలతో అభిషేకం నిర్వహించారు. ఆలయానికి వచ్చిన భక్తులు అమ్మవారికి బోనాలు తీశారు. ఒడి బియ్యం పోసి మొక్కులు తీర్చుకున్నారు. ఆలయంవద్ద డప్పు చప్పుడు శివసత్తుల పూనకాలతో ఆల య ప్రాంగణం భక్తులతో కిటకిటలాడింది.

చిలప్‌చెడ్(నర్సాపూర్): చాముండేశ్వరీ ఆల యానికి వచ్చిన భక్తులు అమ్మవారిని దర్శిం చుకొని మొక్కు లు సమర్పించుకున్నారని ఆలయ అర్చకులు తెలిపారు.

వేంకటేశ్వర ఆలయంలో..


పూజలు చేస్తున్న కిషన్‌రావు

చేగుంట(తూప్రాన్): మండలంలోని ఇబ్రహీం పూర్ గ్రామం వేంకటేశ్వర ఆలయంలో ఆది వారం ఆలయ ధర్మకర్త కిషన్‌రావు దేశ్‌ముఖ్ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలను నిర్వహిం చారు. జగద్గురు రామానుజాచార్య జయంతి తోపాటు వైశాఖ మాస ప్రత్యేక పూజలను నిర్వహించారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ రాములు, రాజు, పోచయ్య, భిక్షపతి, మల్లేశం తోపాటు ఆలయ పూజారులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌తోనే అభివృద్ధి, సంక్షేమం సాధ్యం
పార్టీ మండల అధ్యక్షుడు నిమ్మ రమేశ్

టేక్మాల్(మెదక్): కాంగ్రెస్‌తోనే అభివృద్ధి సాధ్యమని పార్టీ మండల అధ్యక్షుడు నిమ్మ రమేశ్ తెలిపారు. ఆదివారం మండల కేంద్ర మైన టేక్మాల్‌లో ఆయన మాట్లాడుతూ.. మను షులు, కులమతాల మధ్య విద్వేషాలను సృ ష్టించడమే తప్ప బీజేపీ దేశానికి చేసిందేమీలే దన్నారు. రాజకీయాలకు దేవుళ్లను వాడుకుం టున్నారని, రాజ్యాంగాన్ని మార్చేందుకు కుట్రలు చేస్తున్నారని విమర్శించారు. కాంగ్రెస్ జహీరాబాద్ ఎంపీ అభ్యర్థి సురేశ్ షెట్కార్‌ను గెలిపించాలన్నారు.

మదర్స్ డే వేడుకలు

నర్సాపూర్: నర్సాపూర్‌కు చెందిన యువకులు స్థానిక ప్రభుత్వ ఆస్పత్రిలో మదర్స్ డే వేడు కలు నిర్వహించారు. పట్టణానికి చెందిన చైతన్య, శ్యామ్, శరత్, సందీప్, అయ్యస్ తది తరులు స్థానిక ప్రభుత్వ ఏరియా ఆస్పత్రిలోని మహిళ సిబ్బంది, వైద్యం పొందుతున్న మహి ళలతో కలిసి కేక్ కట్ చేయించారు. అనంతరం పండ్లు పంపిణీ చేశారు.

సీఎం రేవంత్‌రెడ్డి ఫుట్‌బాల్ జట్టులో పైతర విద్యార్థిని


మెమొంటో అందుకుంటున్న క్రీడాకారులు

నర్సాపూర్: నియోజకవర్గంలోని కొల్చారం మండలం పైతర గ్రామానికి చెందిన సోమ న్నగారి లక్ష్మి, రవీందర్‌రెడ్డి దంపతుల కూతు రు రచన హైదరాబాద్‌లోని హెచ్‌సీయూలో ఎకనామిక్స్ మాస్టర్స్ డిగ్రీ ఫైనలియర్ చదువు తుంది. కాలేజీలో ఆదివారం ఫుట్‌బాల్ పోటీలు జరిగాయి. సీఎం రేవంత్‌రెడ్డి జట్టులో రచనకు ఫుట్‌బాల్ ఆడే అవకాశం లభించింది. రేవంత్‌రెడ్డి జట్టు యూనివర్సిటీ విజేతగా నిలవడంతో ఆయన జట్టు క్రీడాకారులకు మెమొంటో అందజేసి అభినందించారు.

ఓటింగ్‌కు అంతా సిద్ధం

- గ్రామాలకు చేరిన పోలింగ్ సిబ్బంది
- పోలీసుల భారీ బందోబస్తు


చేగుంట(తూప్రాన్): కర్నాల్‌పల్లిలో ఏర్పాటు చేసిన మోడల్ పోలింగ్ కేంద్రం


నిజాంపేట(మెదక్): కల్వకుంట పోలింగ్ కేంద్రానికి వస్తున్న ఎన్నికల సిబ్బంది


నర్సాపూర్: ఎన్నికల విధులకు పోలీసు సిబ్బంది


కౌడిపల్లి(నర్సాపూర్): ఎన్నికల సామగ్రితో చేరుకుంటున్న అధికారులు

నర్సాపూర్ : పార్లమెంటు ఎన్నికల నిర్వహణకు సర్వం సిద్ధం చేశామని స్థానిక ఆర్‌డీఓ, నియోజక వర్గ ఎన్నికల అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారి జగదీ శ్వర్‌రెడ్డి తెలిపారు. ప్రశాంత వాతావరణంలో ఎన్ని కలు నిర్వహించేందుకు ఏర్పాట్లు చేశామని పేర్కొ న్నారు. ఆదివారం ఎలక్షన్ మెటీరియల్‌ను ఎన్నికల సిబ్బందికి పంపిణీ చేశామన్నారు. నియోజకవర్గం లో 2 లక్షల 27 వేల 126 మంది ఓటర్లు ఉన్నారని వారందరూ తమ ఓటు హక్కు వినియోగించుకు నేందుకు 307 పోలింగ్ బూత్‌లు ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు. నియోజకవర్గాన్ని 30 రూట్లుగా విభజించి 30 మంది రూట్ ఆఫీసర్లు, 30 మంది సెక్టార్ ఆఫీసర్లను నియమించామన్నారు. పోలింగ్ నిర్వహించేందుకు 1,400 మంది ప్రిసైడింగ్, అసి స్టెంట్ ప్రిసైడింగ్ ఇతర పోలింగ్ సిబ్బందిని నియమించామని, శాంతియుతంగా ఎన్నికలు నిర్వ హించేందుకు 800 మంది పోలీసులతో బందోబస్తు ఏర్పాటు చేశామన్నారు. ఎక్కడైనా ఈవీఎంలలో సాంకేతిక సమస్య తలెత్తితే పరిష్కరించేందుకు ఈసీఐఎల్‌కు చెందిన ముగ్గురు ఇంజనీర్లు అందు బాటులో ఉన్నారని, వారిని నర్సాపూర్, హత్నూర, కౌడిపల్లి కేంద్రాల్లో అందుబాటులో ఉంచనున్నట్లు వివరించారు.

నిజాంపేట(మెదక్): నిజాంపేట మండల పరి ధిలోని 28 పోలింగ్ బూత్‌లకు సిబ్బంది, ఈవీఎం మిషన్లు చేరుకున్నాయి. పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేశారు. ఓటర్లు ఎలాంటి మద్యానికి, నగదుకు ప్రలోభాలకు గురి కాకుండా ఓటు హక్కు ను స్వేచ్ఛాయుత వాతావరణంలో వినియోగించు కోవాలని ఎస్‌ఐ శ్రీనివాస్ రెడ్డి తెలిపారు.

29,215 మంది ఓటర్లు..

కౌడిపల్లి(నర్సాపూర్): మండలంలో 29 గ్రామ పం చాయతీలు ఉండగా 39 పోలింగ్ బూత్‌లు ఉన్నాయి. మొత్తం ఓటర్లు 29,215 మంది ఓటర్లు ఉన్నారు. ఇందులో స్త్రీలు 14,917, పురుషులు 14,298 ఉన్నారు. పోలింగ్ కేంద్రాలకు పీఓ, ఏపీ ఓతోపాటు ఇతర అధికారులు ఈవీఎం మిషన్లు, వీవీప్యాట్‌తోపాటు ఇతర సామగ్రితో చేరుకు న్నారు. అధికారులు బూత్‌వారీగా ఓటర్ల జాబి తాతో పోలింగ్‌కు సంబంధించి ఏర్పాట్లు చేస్తు న్నారు. ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఏర్పాట్లు చేసినట్లు తహసీల్దార్ ఆంజనేయులు తెలిపారు. పోలీస్‌లతో బందోబస్త్ ఏర్పాటు చేసినట్లు ఎస్‌ఐ రంజిత్‌కుమార్‌రెడ్డి తెలిపారు.

38 పోలింగ్ కేంద్రాల్లో

చేగుంట(తూప్రాన్): మండలంలోని పోలింగ్ కేం ద్రాల్లో ఏర్పాట్లు పూర్తి చేశారు. ఆదివారం మధ్యాహ్నం నుంచి ఆయా పోలింగ్ స్టేషన్‌లకు సిబ్బంది తరలివచ్చారు. తహసీల్దార్ గియా సున్నీ సాబేగం రెవెన్యూ అధికారులతోపాటు పంచాయతీ కార్యదర్శులు వారికి కావాల్సిన ఏర్పాట్లు చేశారు. కర్నాల్‌పల్లి గ్రామంలో మోడల్ పోలింగ్ కేంద్రాన్ని ఏర్పాటు చేయగా మండలంలో 38 పోలింగ్ కేం ద్రాల్లో ఎన్నికలను నిర్వహించనున్నారు.

పెద్దశంకరంపేట(మెదక్): మండల కేంద్రానికి ఆది వారం సాయంత్రం ఈవీఎంలతోపాటు సిబ్బంది చేరుకున్నారు. ఆయా కేంద్రాల్లో అవసరమైన వస తులను అధికారులు ఏర్పాటు చేశారు.

మోడల్ పోలింగ్ కేంద్రాలు..


శివ్వంపేట(నర్సాపూర్) : పిల్లుట్ల పోలింగ్ కేంద్రానికి చేరుకున్న ఎన్నికల సిబ్బంది

శివ్వంపేట(నర్సాపూర్) : మండల వ్యాప్తంగా 52 పోలింగ్ బూత్‌లకు గాను 33 వేల 405 మంది ఓటర్లు ఉన్నారు. శివ్వంపేట, పాంబండలను మోడల్ పోలింగ్ కేంద్రాలుగా ముస్తాబు చేశారు. ఆదివారం సాయత్రం పోలింగ్ స్టేషన్లకు ఎన్నికల సిబ్బంది చేరుకొని పోలింగ్ పత్రాలను సిద్ధం చేసుకున్నారు. 212 సిబ్బంది ఎన్నికల విధులు నిర్వహిస్తున్నట్లు తహసీల్దార్ శ్రీనివాస్‌చారి తెలి పారు. ఓటర్లు పోలింగ్ కేంద్రానికి వచ్చేటప్పుడు 14 రకాల గుర్తింపు కార్డుల్లో ఏదైనా ఒకటి వెంట తీసుకెళ్లాలని సూచించారు.

సమస్యాత్మక గ్రామాలపై దృష్టి


సిబ్బందితో మాట్లాడుతున్న ఖాజా మొహిజొద్దీన్

తూప్రాన్: మున్సిపల్ పరిధి, మండలంలోని ఆయా గ్రామాల్లో ప్రభుత్వ పాఠశాలల్లో ఎన్నికల కోసం ఓటర్లకు, సిబ్బందికి ఎలాంటి ఇబ్బం దులు తలెత్తకుండా అధికారులు ఏర్పాట్లు చేశారు. ఎన్నికల సిబ్బంది పట్టణం, గ్రామాల వారిగా ఎన్నికల సామగ్రితో చేరుకున్నారు. పోలింగ్ కేంద్రాల్లో వెలుతురు, నీరు, మూత్రశా లలు ఉండే విధంగా చర్యలు తీసుకున్నట్లు మున్సిపల్ కమిషనర్ ఖాజా మొహిజొద్దీన్ పేర్కొన్నారు. ఇదిలా ఉంటే పోలీస్ ప్రత్యేక బల గాలు గ్రామాలకు చేరుకున్నాయి. సమస్యాత్మక గ్రామాలపై పోలీసులు ప్రత్యేక ఏర్పాట్లు చేసి నట్లు తెలిపారు.

ఓటర్లను ఆకర్శించేందుకే..


పోలింగ్ కేంద్రాన్ని పరిశీలిస్తున్న సీడీపీఓ హేమభార్గవి

- మోడల్ పోలింగ్ కేంద్రం ఏర్పాటు
- సీడీపీఓ హేమభార్గవి

కౌడిపల్లి(నర్సాపూర్): మండల కేంద్రమైన కౌడి పల్లిలోని మోడల్ పోలింగ్ కేంద్రాన్ని మహిళా, శిశు సంక్షేమశాఖ ఐసీడీఎస్ నర్సాపూర్ ప్రాజెక్ట్ సీడీపీఓ హేమభార్గవి ఆదివారం పరిశీలించారు. ఓటర్లను ఆకర్శించేందుకు పోలింగ్ కేంద్రం ముందు మామిడి కొమ్మలు, కొబ్బరి మట్టలతో తోరణాలు ఏర్పాటు చేశామన్నారు. రంగుల ముగ్గులు వేసి మోడల్ పోలింగ్ కేంద్రంగా తీర్చిదిద్దినట్లు పేర్కొ న్నారు. ఓటర్లు ఓటు హక్కును వినియోగించుకో వాలని తెలిపారు. కార్యక్రమంలో ఐసీడీఎస్ సూప ర్‌వైజర్ అంజమ్మ, పంచాయతీ కార్యదర్శి వెంక టేశం, కారోబార్ ఎల్లం, అంగన్‌వాడీ టీచర్లు ఫరీద, కమల, సుమిత్ర, నిర్మల, రేణుక, రజియసుల్తాన తదితరులు పాల్గొన్నారు.

సోషల్ మీడియా కన్వీనర్‌పై దాడి
ఇద్దరిపై కేసు నమోదు

చేగుంట(తూప్రాన్): బీజేపీ దుబ్బాక నియో జకవర్గ సోషల్ మీడియా కన్వీనర్‌పై దాడి విష యంలో ఇద్దరిపై కేసు నమోదు చేసినట్లు ఎస్‌ఐ బాలరాజు తెలిపారు. శనివారం రాత్రి కర్నాల్‌పల్లి నుంచి కారులో బీజేపీ సోషల్ మీడియా కన్వీనర్ ఆంజనేయులుతోపాటు మండల శాఖ అధ్యక్షుడు భూపాల్ చేగుంటకు వస్తున్నారు. చేగుంట ప్రభుత్వ ఆస్పత్రి ఆవ రణలోకి రాగానే వారి కంటే ముందు కారులో వస్తున్న జెడ్పీటీసీ ముదాం శ్రీనివాస్, సొసైటీ చైర్మన్ కొండల్‌రెడ్డి కారును ఆపి ఆంజనేయు లును కారులోంచి బయటకు పిలిచి దాడి చేశారు. గాయపడిన ఆంజనేయులు చేగుంట పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు. బాధితుడి ఫిర్యాదు మేరకు ముదాం శ్రీనివాస్‌తోపాటు సొసైటీ చైర్మన్ కొండల్‌రెడ్డిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్‌ఐ తెలిపారు.

గుంతలో పడి వ్యక్తి..

పటాన్‌చెరు టౌన్: ఎండ్రకాయలు పట్టేందుకు వెళ్లి గుంతలో పడి ఓ వ్యక్తి మృతిచెందాడు. ఈ సంఘటన పటాన్‌చెరు పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. హెడ్ కానిస్టేబుల్ నరేష్ ముదిరాజ్ కథనం ప్రకారం పటాన్‌చెరు మండలం రామే శ్వరంబండ గ్రామం వీకర్ సెక్షన్ కాలనీకి చెం దిన డప్పు నర్సింలు(35) కూలి పనులు చేస్తుంటాడు. ఈ క్రమంలో 10వ తేదీన తన స్నేహితులు నాగులు, బాలకృష్ణతో కలిసి పని కి వెళ్లాడు. మల్లన్న గుట్ట సమీపంలోని గుం తల్లో ఎండ్రకాయలు పట్టే క్రమంలో ప్రమాద వశాత్తు గుంతలో పడి మునిగిపోయాడు. దీం తో వెంటఉన్న స్నేహితులు కుటుంబ సభ్యు లకు సమాచారం ఇచ్చారు. వారు వచ్చి గుం తలో గాలింపు చేపట్టగా ఆచూకీ లభించలేదు. 11వ తేదీన మృతదేహం తేలడంతో సమా చారం తెలుసుకున్న పోలీసులు మృతదేహాన్ని పోస్టుమార్టం కోసం ఆసుపత్రికి తరలించారు.

అక్రమ మద్యం స్వాధీనం


మద్యాన్ని స్వాధీనం చేసుకుంటున్న పోలీసులు

పెద్దశంకరంపేట(మెదక్): మండల కేంద్రంలో అక్ర మంగా విక్రయిస్తున్న మద్యాన్ని పోలీసులు స్వా. దీనం చేసుకున్నారు. ఎస్ఐ.శంకర్ కథనం మేరకు.. పెద్దశంకరంపేటలో మున్నూరు చంద్రన్ అనే వ్యక్తి ఆదివారం మద్యాన్ని విక్రయిస్తున్నాడనే సమా చారం వచ్చింది. షాపుపై దాడి చేసి రూ.20 వేల విలువైన మద్యాన్ని స్వాధీనం చేసుకున్నారు. కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ పేర్కొన్నారు.

నార్సింగిలో..

చిన్నశంకరంపేట(మెదక్): నార్సింగి మండల కేం ద్రం నుంచి అక్రమంగా మద్యం తరలిస్తుండగా శని వారం రాత్రి పోలీసులు పట్టుకున్నారు. రామాయం పేట మండలం వెంకటాపూర్(ఆర్)కు చెందిన కొం డల్‌రెడ్డి మద్యం తరలిస్తుండగా పోలీసులకు పట్టుబడ్డాడు. 24 బీర్లు, 5 బ్లెండర్ స్ప్రైడ్ ఫుల్ బాటిళ్లు స్వాధీనం చేసుకొని, కేసు నమోదు చేసి నట్లు పోలీసులు తెలిపారు.

నిజాంపేటలో..

నిజాంపేట(మెదక్): మండల కేంద్రంలో ఆదివా రం ఓ వ్యక్తికి సంబంధించిన స్థలంలో అక్రమంగా నిల్వ ఉంచిన మద్యాన్ని స్వాధీనం చేసుకున్నట్లు ఎస్ఐ శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. మండల కేంద్రానికి చెందిన లచ్చపేట రామాగౌడ్‌కు చెం దిన వ్యవసాయ పొలం వద్ద ఉన్న ఫామ్‌హౌస్‌లో అక్రమంగా నిల్వ ఉంచిన 74 మద్యం బాటిల్లు పట్టుకొని అతిపై కేసు నమోదు చేశామన్నారు.


పోలీసులు స్వాధీనం చేసుకున్న మద్యం

గుర్తు తెలియని వ్యక్తి మృతి


మృతదేహాన్ని పరిశీలిస్తున్న ఎస్ఐ

చిన్నశంకరంపేట(మెదక్): గుర్తు తెలియని వ్యక్తి మృతి చెందిన ఘటన నార్సింగి మండల కేంద్రంలో చోటు చేసుకుంది. నార్సింగి ఎస్ఐ అమ్మద్ మోహి నొద్దీన్ కథనం మేరకు.. ఆదివారం నార్సింగి జెడ్పీ పాఠశాల వెనుకాల మృతదేహం గుర్తించిన స్థాని కులు పోలీసులకు సమాచారం అందించారు. కుడి చేతికి స్టీల్ చైన్, చేతిపై సంతోష్.ఎం అని హిందీ భాషాలో పచ్చబొట్టు ఉందని ఎస్ఐ తెలిపారు. ఎడమ చేతిపై బీ పచ్చబొట్టు ఉందని, 40 నుంచి 50 ఏళ్ల మధ్య వయస్సు ఉంటుందన్నారు. మతి స్థిమితం లేకపోవడంతోపాటు అనారోగ్యంతో మృ తి చెంది ఉండవచ్చని భావిస్తున్నట్లు ఎస్ఐ తెలి పారు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు వివరించారు. మృతుడిని ఎవరైనా గుర్తిస్తే తమను సంప్రదించాలని సూచించారు.

అకాల వర్షం.. తడిసిన ధాన్యం


టేక్మాల్‌లో తడిసిన ధాన్యం

టేక్మాల్(మెదక్): టేక్మాల్ మండలంలో ఆదివారం కురిసిన అకాల వర్షంతో రైతులు రోడ్లపై ఆరబోసిన ధాన్యం తడిసిపోయింది. పూర్తిగా ఎండి కొనుగోలు కేంద్రాలకు సిద్ధం చేసుకుంటున్న తరుణంలో వర్షం వచ్చి ధాన్యం తడిపోయిందని రైతులు వాపోతు న్నారు. నిత్యం ధాన్యాన్ని ఆరబోసేందుకు నానా అవస్థలు పడాల్సి వస్తుందని వెంటనే ధాన్యం కొను గోలు చేయాలని రైతులు కోరుతున్నారు.

ఉరుములు మెరుపులతో వర్షం

కొల్చారం(నర్సాపూర్): మండల వ్యాప్తంగా ఆది వారం ఉరుములు మెరుపులతో తేలికపాటి వర్షం కురిసింది. కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం కుప్పలు, తూకం వేసిన బస్తాలు కొద్దిమేర తడిసాయి.

పాము కాటుతో వ్యక్తి మృతి


దుర్గయ్య మృతదేహం

కౌడిపల్లి(నర్సాపూర్): పాము కాటుతో వ్యక్తి మృతి చెందాడు. ఈ ఘటన కౌడిపల్లి మండలం కూకుట్లప ల్లిలో చోటు చేసుకుంది. ఆదివారం మృతుడి కు టుంబ సభ్యులు, స్థానికుల కథనం మేరకు.. కూకు ట్లపల్లి గ్రామానికి చెందిన జంగం దుర్గయ్య(60) కుటుంబ సభ్యులతో కలిసి శనివారం రాత్రి ఇంటి డాబాపై పడుకున్నారు. కొద్దిసేపటికి జంగం దుర్గ య్యకు కాలు, చేతికి ఏదో కరిచినట్లు అనిపించడం తో లేచి చూడగా పక్కన కట్ల పాము కనిపించింది. కుటుంబ సభ్యులు పామును చంపి వెంటనే బాధితుడిని కౌడిపల్లిలోని ప్రభుత్వ సీహెచ్‌సీ ఆస్పత్రికి తీసుకొచ్చారు. ఇక్కడ పాముకాటుకు చికిత్స లేదని స్టాఫ్ నర్స్ చెప్పడంతో హైదరాబా ద్‌లోని ఓ ప్రైవేట్ ఆస్పత్రికి తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందాడు. ఈ విషయంపై సీహెచ్‌సీ ఇన్‌చార్జి సూపరింటెండెంట్ రాజేశ్ కుమార్, పీహెచ్‌సీ మం డల వైద్యాధికారి ప్రవీన్ కుమార్‌ను 'సాక్షి' ఫోన్‌లో వివరణ కోరగా ఆస్ప త్రిలో యాంటీ స్నేక్ వీరం 40 వాయిల్స్ అందుబా టులో ఉన్నాయన్నారు. సిబ్బంది చికిత్స చేయకపో వడంతోపై విచారణ చేస్తామని చెప్పారు.

పార్టీలో చేరిన వారికి ప్రత్యేక గుర్తింపు

కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్‌చార్జి కాటా శ్రీనివాస్‌గౌడ్

జిన్నారం(పటాన్‌చెరు): ఇతర పార్టీల నుంచి కాం గ్రెస్‌లో చేరిన వారికి ప్రత్యేక గుర్తింపు ఉంటుందని కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్‌చార్జి కాటా శ్రీనివా స్‌గౌడ్ అన్నారు. మండలంలోని సోలక్‌పల్లి గ్రామా నికి చెందిన బీఆర్ఎస్ నేత శ్రీకాంత్‌గౌడ్ ఆధ్వర్యం లో ఆదివారం పలువురు యువకులు, నాయకులు కాటా శ్రీనివాస్‌గౌడ్ సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ చేపడుతున్న సంక్షేమ కార్యక్రమాలకు ఆక ర్షితులై ఇతర పార్టీల నాయకులు కాంగ్రెస్‌లో చేరేం దుకు ముందుకు వస్తున్నారన్నారు. పార్టీలో చేరిన వారికి తగిన ప్రాధాన్యత ఉంటుందన్నారు. ఎంపీ ఎన్నికల్లో కాంగ్రెస్ అధిక స్థానాల్లో విజయం సాధి స్తుందని ధీమా వ్యక్తం చేశారు. కార్యక్రమంలో ఎం పీపీ రవీందర్‌గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

తప్పుడు ప్రచారం నమ్మకండి

ఎమ్మెల్యే డాక్టర్ సంజీవరెడ్డి

నారాయణఖేడ్: ప్రతిపక్ష పార్టీలు పాత వీడి యోలను సామజిక మాధ్యమాల్లో వైరల్ చేస్తూ ఎన్నికల్లో లబ్ధి పొందాలని ప్రయత్నిస్తున్నాయని ఖేడ్ ఎమ్మెల్యే డాక్టర్ సంజీవరెడ్డి పేర్కొన్నారు. ఆదివారం విలేకర్లతో మాట్లాడారు. జహీరాబాదు పార్లమెంట్ అభ్యర్థి సురేష్ షెట్కార్‌కు తనకు మధ్య విభేధాలు ఉన్నట్లు పాత వీడియోలను ప్రతిపక్ష పార్టీల నాయకులు సామజిక మాధ్య మాల్లో వైరల్ చేస్తున్నారన్నారు. షెట్కార్, తాను ఒక్కటేనని, ఐకమత్యంగానే ఉన్నామన్నారు. కాంగ్రెస్ కార్యకర్తలు తప్పుడు ప్రచారాన్ని తిప్పికొ ట్టాలన్నారు.

కంకర వేశారు.. మరిచారు

- అధ్వానంగా చిన్నశంకరంపేట రోడ్లు
- వాహనదారులకు తప్పని ఇబ్బందులు
- తరచూ రోడ్డు ప్రమాదాలు
- పట్టించుకోని పాలకులు


చిన్నశంకరంపేట మండల కేంద్రం నుంచి జంగరాయికి వెళ్లే రోడ్డు దుస్థితి

చిన్నశంకరంపేట(మెదక్): రహదారి మరమ్మతులు చేపడుతున్నామని చెప్పి ఉన్న బీటీ రోడ్డును తవ్వేసి కంకర పరిచారు. ఆరు నెలలు అవుతున్నా పనులు పూర్తి చేయకపోవడంతో రాకపోకలు సాగించడానికి అవస్థలు పడుతున్నామని చిన్నశంకరంపేట మం డలం జంగరాయి సమీప గ్రామాల ప్రజలు ఆవే దన వ్యక్తం చేస్తున్నారు.

చిన్నశంకరంపేట మండల కేంద్రం నుంచి జం గరాయి గ్రామానికి వెళ్లే రోడ్డు మరమ్మతుల కోసం అప్పటి ప్రభుత్వం రూ.95 లక్షల నిధులు మం జూరు చేసింది. పనులు మొదలుపెట్టిన కాంట్రాక్టర్ అప్పటికే ఉన్న బీటీ రోడ్డును తొలగించి నూతనం గా కంకర పరిచారు. ఇది జరిగి ఆరు నెలలు అవు తున్నా చేపట్టిన పనులు ముందుకు సాగడం లేదు. రహదారిని అభివృద్ధి చేయడంలో అధికారులు, పాలకులు నిర్లక్ష్యం వ్యవహరిస్తున్నారని వాహన దారులు వాపోతున్నారు. ప్రభుత్వ అధికారులు స్పందించి రోడ్డును బాగు చేయాలని కోరుతు న్నారు. చిన్నశంకరంపేట మండల కేంద్రం నుంచి జంగరాయి, చందాపూర్, మల్లుపల్లి గ్రామాల ప్రజలు ఈ రోడ్డుపై నిత్యం ప్రయాణిస్తారు. ఈ క్రమంలో అదుపుతప్పి ప్రమాదాలకు గురైతున్నట్లు గ్రామస్తులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

మరికొన్ని రోడ్ల పరిస్థితి అంతే..

చిన్నశంకరంపేట మండలం చందంపేట నుంచి సూరారం మీదుగా జంగరాయి రోడ్డు లింక్ చేస్తూ ఆర్‌అండ్‌బీ ద్వారా నిధులు మంజూరైనా రోడ్డు పరిస్థితి అధ్వానంగానే ఉంది. చందంపేట నుంచి సూరారం వరకు మట్టి పనులు నిర్వహించిన కాం ట్రాక్టర్ మిగితా పనులు చేపట్టకుండా ఉదాసీనం గా వ్యవహరిస్తున్నారు. అలాగే చిన్నశంకరంపేట -మెదక్ ప్రధాన రహదారి నుంచి కొర్విపల్లి తండా రోడ్డు కూడా పనులు ప్రారంభించి మట్టిని పోయిం చారు. కాంట్రాక్టర్ మిగితా పనులు చేయడం లేదు. అధికారులు స్పందించి అసంపూర్తిగా పనులను పూర్తి చేసేందుకు చర్యలు చేపట్టాలని స్థానికులు కోరుతున్నారు.

ప్రమాదాలకు గురవుతున్నాం



జంగరాయి నుంచి చిన్నశంక రంపేటకు పనులపై వెళ్లి రావాలంటానే అర చేతిలో ప్రాణం పెట్టుకొని పోవాల్సి వస్తుంది. కంకరపై వెళ్లడం వల్ల బైక్ అదుపు తప్పుతుంది. ఈ క్రమంలో ప్రమాదాలకు గురవుతున్నాం. దుమ్ముధూళి కూడా ఎక్కువగా వస్తుంది. అధికారులు స్పం దించి రోడ్డుకు మరమ్మతులు చేపట్టాలి.

– గణేశ్, మల్లుపల్లి

మరమ్మతులు చేయించాలి



కంకర పరిచిన రోడ్డుపై ఆటోలో ప్రయాణించలేకపో తున్నాం. గమ్యానికి సురక్షితం గా చేరేందుకు బయపడాల్సిన పరిస్థితి నెలకొంది. అనారోగ్యంతో ఉన్న వారిని ఆటోలో తీసుకెళ్లా లంటే ఇబ్బందిగా ఉంది. అధికారులు రోడ్డు బాగు చేసేందుకు చర్యలు చేపట్టి ప్రయాణి కులను ప్రమాదాల నుంచి రక్షించాలి.

– శ్రీనివాస్‌గౌడ్, జంగరాయి

సాక్షి
మీరు వివాహ, జన్మదిన, పదవీ విరమణ శుభాకాంక్షలు, శ్రద్ధాంజలి, వర్ధంతి, జయంతి, వ్యాపార, ఉద్యోగ ప్రకటనలు, నోటీసులు, బహిరంగ ప్రకటనలు మొదలగు అన్ని రకాల ప్రకటనలు సాక్షి దినపత్రిక కొరకు సంప్రదించండి.
కె. లక్ష్మణ్ 9502735264